విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

మంగళవారం 23 ఏప్రిల్ 2024 8 పేజీలు

ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

- 'వెలుగొండ'ను 80 శాతం పూర్తి చేసింది వైఎస్ఆర్
- ప్రాజెక్టుకు జగన్ మసిపూసి మారేడుకాయ చేశారు
- ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి
- ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- యర్రగొండపాలెంలో భారీ ర్యాలీ
- యర్రగొండపాలెం, దోర్నాల, చీమకుర్తి ప్రాంతాల్లో పాల్గొన్న షర్మిల, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. కూటమి నాయకులతో కలిసి ఆమె ప్రకాశం జిల్లాల్లో సోమవారం సుడిగాలి పర్యటన చేశారు.

-విశాలాంధ్ర, దోర్నాల

2లో

నామినేషన్ల కోలాహలం

- ఒంగోలు, కొండేపీ, మార్కాపురంలో వైసీపీ భారీ ర్యాలీ, సభలు
- యర్రగొండపాలెం, మార్కాపురంలో ఇండియా కూటమి అభ్యర్థుల నామినేషన్
- పాల్గొన్న వైఎస్ షర్మిల
- దర్శిలో సత్తా చాటిన టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి
- భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు
- ఉగ్ర, కందుల సాదాగా నామినేషన్ సెట్‌లు దాఖలు

కొండేపీలో వైసీపీ అభ్యర్థి ఆదిమూలపు సురేష్ నామినేషన్ వేస్తున్న దృశ్యం

దర్శిలో తెలుగుదేశం అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి నామినేషన్ వేస్తున్న దృశ్యం

మార్కాపురంలో ఇండియా కూటిమి అభ్యర్థి షేక్ సైదా నామినేషన్ వేస్తున్న దృశ్యం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :

జిల్లాలో నామినేషన్ల పర్వం ఊపందుకొంది. ఐదవరోజైన సోమవారం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో వైసీపీ, టీడీపీ, ఎన్డీఏ కూటమి అభ్యర్ధులతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్ధులు పెద్ద ఎత్తున నామినేషన్‌లు దాఖలు చేశారు. యర్రగొండపాలెంలో ఇండియా కూటమి అభ్యర్థి బూదాల అజితారావు, మార్కాపురంలో ఎస్‌కె సైదాతో పాటు ఒంగోలులో వైసీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి, కొండేపీలో ఆదిమూలపు సురేష్, మార్కాపురం అన్నా రాంబాబు భారీ ర్యాలీ సభలతో హోరెత్తించి నామినేషన్ దాఖలు చేయగా యర్రగొండపాలెంలో ఇండియా కూటమి అభ్యర్థి బూదాల అజితారావు నామినేషన్ సందర్భంగా ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల దోర్నాల నుంచి భారీ ర్యాలీగా దోర్నాల, యర్రగొండపాలెంలో భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ సెట్‌లను దాఖలు చేశారు. షర్మిలతో పాటు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, స్థానిక సీపీఐ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో ఇండియా కూటిమి అభ్యర్థి బూదాల అజితారావు నామినేషన్ వేస్తున్న దృశ్యం

మార్కాపురంలో ఎస్‌కె సైదా నామినేషన్ దాఖలు చేయగా వీరి వెంట సీపీఐ సీనియర్ నాయకులు నియోజకవర్గ ఇన్‌ఛార్జి అందె నాసరయ్య పాల్గొన్నారు. కొండేపీలో ఆదిమూలపు సురేష్ వేలాది

మిగతా 2 లో ...

అంత్యక్రియలు

కీ॥శే॥ మాగుంట విజయ్ రెడ్డి గారు

ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యులు కీ॥శే॥ మాగుంట సుబ్బరామ రెడ్డి - శ్రీమతి మాగుంట పార్వతమ్మ గార్ల కుమారుడు మాగుంట విజయ్ రెడ్డి గారు (విజయ్ బాబు) ఏప్రిల్ 22వ తేది సోమవారం తెల్లవారుజామున పరమపదించారు.

అంతిమ సంస్కారాలు ఏప్రిల్ 23వ తేది మంగళవారం మ॥ గం॥ 2.45 ని॥లకు నెల్లూరు - సరస్వతి నగర్ లోని వారి స్వగృహంనందు నిర్వహించబడును

అంతిమయాత్ర ఏప్రిల్ 23వ తేది మంగళవారం సా॥ గం॥ 4.45 ని॥లకు నెల్లూరు - సరస్వతి నగర్‌లోని కీ॥శే॥ మాగుంట సుబ్బరామరెడ్డి వారి స్వగృహము నుండి బయలుదేరును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

: కుటుంబ సభ్యులు :

మాగుంట పార్వతమ్మ (తల్లి)
మాగుంట మమత (భార్య)
మాగుంట సుబ్బరామ్ రెడ్డి (కుమారుడు)
ఆనం శివకుమార్ రెడ్డి (బావ)
ఆనం సుమాలిని (అక్క)

మాగుంట శ్రీనివాసులు రెడ్డి
పార్లమెంట్ సభ్యులు, ఒంగోలు
మాగుంట కిరణ్ రెడ్డి
మాగుంట రాఘవ రెడ్డి
మాగుంట నిఖిల్ రెడ్డి

పదవ తరగతి పరీక్షల్లో బీవీ సుబ్బయ్య స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : 2024 పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని పేర్నమిట్ట బీవీ సుబ్బయ్య హై స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. మొత్తం 135 మంది విద్యార్థులు పరీక్షలకు రాయగా 134 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు .వారిలో 20 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. ఆ పాఠశాల విద్యార్థి గుంటక సాయిసాద్విక 585 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమరాలుగా నిలిచింది.పి భార్గవ్ రెడ్డి 581 మార్కులు సాధించి పాఠశాలలో ద్వితీయ స్థానంలో నిలవగా జీవి సంతోష్ రెడ్డి 574 మార్కులు సాధించి పాఠశాలలో తృతీయ స్థానంలో నిలిచాడు. పరీక్షా ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన పాఠశాల సిబ్బందిని పాఠశాల కరస్పాండెంట్ బొడ్డు కోటిలింగం హెచ్ఎం వై వేణుగోపాల్ రెడ్డి అభినందించారు.

వైసీపీ నుండి టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని ఎనికపాడు గ్రామంలో వైసీపీ నుండి నియోజకవర్గ టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ సమక్షంలో సోమవారం టీడీపీలో చేరారు. గ్రామ మాజీ సర్పంచ్ బీ వై ప్రసాద్ ఆధ్వర్యమలో 20 కుటుంబాల వారికి టీడీపీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, బాపట్ల పార్లమెంట్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, విక్రమ్ కోటయ్య, బి. వెంకటేశ్వర్లు, రాఘవ గణేష్ చిన్న రాఘవ, వై శ్రీనివాసరావు, నారాయణ కోతి కోటేశ్వరరావు జి శ్రీను నల్లూరు బుచ్చయ్య మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఆదిమూలపు సురేష్‌కు అపూర్వ స్వాగతం

విశాలాంధ్ర-టంగుటూరు : కొండేపి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నామినేషన్ సోమవారం దాఖలు చేశారు. సింగరాయకొండలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీ గా టంగుటూరు చేరుకున్నారు. టంగుటూరు చేరుకున్న ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి లకు అలకూరపాడు సర్పంచ్ బిళ్లా ఝాన్సీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు గుమ్మడికాయలతో దిష్టి తీసి స్వాగతం పలికారు. టంగుటూరులోని బొమ్మల సెంటర్లో అంబేద్కర్, జ్యోతిబాపూలే, బాబు జగజీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏంసి డైరెక్టర్ కుమ్మ సురేంద్ర ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు, అనంతరం నామినేషన్ కు కొండపి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతపల్లి హరిబాబు ఆనం సత్యనారాయణరెడ్డి పుట్టా వెంకటరావు బొట్ల రామారావు సూదనగుంట నారాయణ సోమేపల్లి మురళీకృష్ణ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర-దోర్నాల : ఆంధ్రప్రదేశ్‌కు కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హెూదా సాధ్యమవుతుందని వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల పేర్కొన్నారు. ఇండియా కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ షర్మిల సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, కూటమి నాయకులతో కలిసి జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా దోర్నాలలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం యర్రగొండపాలెం, చీమకుర్తి తదితర ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో వెలుగొండ ప్రాజెక్టును దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 80 శాతం పూర్తి చేశారని, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రాజెక్టును తానే చేశానంటూ గొప్పలు చెప్పుకుంటూ ప్రాజెక్టు పూర్తి కాగానే ప్రారంభించారని హేళన చేశారు. నాన్న ఆశయాలు ముందుకు తీసుకెళ్తానని ఆమె పేర్కొన్నారు. దేశంలో మోడి ప్రభుత్వం గద్దె దిగాలని, రాష్ట్రంలో మోదితో జత కలిసిన తెలుగుదేశం, వైసీపీ, జనసేన అభ్యర్థులకు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పేదల పక్షపాతి పార్టీ అని, దేశంలో సీపీఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ అనేక పార్టీలు ఏకమై ఇండియా కూటమిగా ఏర్పడి ప్రజల ముందుకు రావడం జరిగిందని అన్నారు. ఈ ఎన్నికల్లో కూటిమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గడిచిన ఐదేళ్లలో జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని దోచుకున్నారని, చివరకు రాజధాని లేని రాష్ట్రంగా నిర్మించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డిని, చంద్రబాబును నమ్మితే మరోసారి ప్రజలు మోసపోక తప్పదన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను ప్రజలను ఆదరించాలని కోరారు. బీజేపీ, టీడీపీ, రెండు రెండేనని అన్నారు. రాష్ట్రంలో గతంలో తెలుగుదేశం, ప్రస్తుతం వైసీపీ రాష్ట్రాన్ని దోచుకున్నారని, మళ్లీ మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెట్టేందుకు జనం ముందుకు వస్తున్నారని అన్నారు. వెనుకబడిన ప్రకాశం జిల్లాలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండా చేసినట్లు ప్రారంభించడం ఏమిటని ప్రశ్నించారు. వెనుకబడిన పశ్చిమ ప్రాంత చిరకాల వాంఛ ప్రత్యేక జిల్లా కావాలని కోరుకుంటుంటే జగన్మోహన్‌రెడ్డి ఇష్టమొచ్చినట్లు జిల్లాల విభజన చేసి మరోసారి ప్రజల మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సందర్భంలో విభజన చట్టంలో పొందుపరిచిన హామీలు అమలు జరగాలంటే బీజేపీని గద్దె దించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఇండియా కూటమి పోటీలో ఉన్న అభ్యర్థులను ఆదరించాలని కోరారు.

విశాలాంధ్ర-చీమకుర్తి : సంతనూతలపాడు నియోజకవర్గం చీమకుర్తిలో బస్టాండ్ సెంటర్లో భారీ బహిరంగ సభలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల మాట్లాడారు. జగన్ వైయస్సార్‌కి వారసుడు కాదు, వారసుడు అయితే గుండ్లకమ్మ ప్రాజెక్ట్‌ను ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ప్రభుత్వమే కల్తీ మద్యం అమ్ముతుంది. రాష్ట్రం మొత్తం మద్యం మాఫీయా, మద్యం అమ్మకాల్లో లెక్క పత్రం లేనే లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి జె.డి.శీలం,సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్, మాది జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పాములపర్తి డేవిడ్ రాజ్, మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శి, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సిపిఎం సిపిఐ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌కు..జిల్లాలో ప్రథమ స్థానం

విశాలాంధ్ర-కనిగిరి : ప్రకాశం జిల్లా కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటి ప్రభంజనం సృష్టించారు. మొత్తం 84 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 73 మంది ప్రథమ శ్రేణిలో, ఐదు మంది ద్వితీయ శ్రేణిలో, ఒక్కరు తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. వెన్నపూస మన్మోహన్ 579/600, షేక్ నస్రిన్ 578/600, షేక్ షహనాజ్ 573/600, సాని కొమ్ము వెంకట రజిత 569/600 మార్కులు సాధించి ప్రతిభను చాటి ఫలితాల ప్రభంజనాన్ని సృష్టించారు. 550కి పైగా మార్కులను 7గురు, 500కు పైగా మార్కులను 20 మంది విద్యార్థులు సాధించారు. గణితంలో 100/100 ముగ్గురు, సైన్స్ లో 100/100 ముగ్గురు విద్యార్థులు మార్కులు సాధించారు. విద్యార్థుల అధ్యాపకుల కృషి ఫలితంగా అత్యుత్తమ ఫలితాలను సాధించారు. జిల్లాలోని ఆదర్శ పాఠశాలలలో మొదటి స్థానాన్ని కనిగిరి ఆదర్శ పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకుని ప్రతిభను చాటి ఆదర్శానికే ఆదర్శంగా నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు, వారిని ఉత్తమ ఫలితాలు సాధిం చేలా కృషిచేసిన అధ్యాపకులకు పాఠశాల ప్రిన్సిపల్ వివి రమణయ్య, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గోపిశెట్టి బాల చెన్నారావులు అభినందనలు తెలియజేశారు.

నామినేషన్ దాఖలు చేసిన 'కందుల'

విశాలాంధ్ర-మార్కాపురం : ఎన్డీఏ కూటమి అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డి సోమవారం ఉదయం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ ఎస్ కే మౌలాలి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నామినేషన్ల కోలాహలం

ఒంగోలులో వైసీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి నామినేషన్ దాఖలు చేస్తున్న దృశ్యం

(మొదటిపేజీ తరువాయి)

మంది నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేసి అనంతరం బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఒంగోలులో బాలినేని శ్రీనివాసరెడ్డితో పాటు ఎంపీ

మార్కాపురంలో వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబు నామినేషన్ వేస్తున్న దృశ్యం

అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు రోడ్డులోని ఫ్లైఓవర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీని ఏర్పాటు చేశారు. ఈ ర్యాలీలో వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో బాలినేని నామినేషన్ దాఖలు చేశారు. మార్కాపురం పట్టణంలో ఔరా అనిపించే విధంగా వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబు నామినేషన్ దాఖలు చేశారు. దర్శిలో తెలుగుదేశం పార్టీ అబ్యర్ధి గొట్టిపాటి లక్ష్మి భారీ ర్యాలీతో సత్తా చాటారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన కనిగిరి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో పాటు మార్కాపురం టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి వారి పేరు బలాల మీద సోమవారం బాగుండటంతో సాదాగా ఒక సెట్‌ను కుటుంబ సభ్యులతో కలిసి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. వీరు ఈ నెల 24,25 తేదీల్లో భారీ ర్యాలీలు, సభలు ఏర్పాటు చేసుకొని మరోసారి నామినేషన్ వేయనున్నారు. మరోపక్క ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా పెద్ద ఎత్తున నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్లకు ఈ నెల 25 చివరిరోజు కావడంతో సోమవారం పెద్ద ఎత్తున నామినేషన్ ప్రక్రియ కొనసాగింది. ఒంగోలుతో పాటు కొండేపీ, దర్శి, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, సంతనూతలపాడు తహశీల్దారు కార్యాలయాల వద్ద పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. నామినేషన్‌కు సమయం దగ్గర పడటంతో జిల్లా వ్యాప్తంగా నామినేషన్ కార్యక్రమంతో పాటు ఎన్నికల ప్రచారం కూడా హెూరెత్తుతుంది. ఈసారి పోటీలో ఉన్న తెలుగుదేశం, వైకాపా అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఖర్చుకు ఎక్కడా వెనుకాడకుండా నామినేషన్ ర్యాలీలో పాల్గొనేవారికి రూ.300 నుంచి 500 వరకు డబ్బులు, క్వార్టర్ మందు, అనంతరం భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం మీద జిల్లాలో నామినేషన్ కోలాహలం ఐదవరోజు అదిరిపోయింది.

25న దద్దాల నామినేషన్‌కు తరలిరండి

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థిగా దద్దాల నారాయణ యాదవ్ ఈ నెల 25వ తేది కనిగిరి ఆర్డీవో కార్యాలయంలో దాఖలు చేయ నున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని విజయంతం చేయాల్సిందిగా ఉపసర్పంచ్ యాదల వేంకట సాయి కిరణ్ కోరుతున్నారు.

చిన్నారి అలకనందకి ఆకుపాటి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని అంకాలమ్మ వీధి ఏకలవ్య నగర్ నందు నివాసం ఉంటున్న దాసరి హరికృష్ణ గంగమ్మల కుమార్తె అలకనంద కాలేయ సమస్యతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆకుపాటి రమణయ్య సోమవారం అనారోగ్య బాధితు రాలకి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసారు.ఈ కార్యక్రమంలో ఆర్థిడ్, పలువురు ఏకలవ్య నగర్ ప్రజలు పాల్గొన్నారు.

సత్తా చాటిన 'ఎస్‌బిఎన్‌ఆర్‌ఎం' విద్యార్థులు

విశాలాంధ్ర - కొమరోలు : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కొమరోలులోని ఎస్బిఎన్ఆర్ఎం పాఠశాల విద్యార్థులు సత్తా చాటి మంచి ఫలితాలు సాధించినట్లుగా పాఠశాల కరస్పాండెంట్ బందుగుల నారాయణరెడ్డి తెలిపారు. జి.చందన కీర్తి 578/600, అజయ్ కుమార్ 578/600, సాయి నిఖిత 576/600, జ్యోతి 576/600, పవిత్ర 576/600, మార్కులు సాధించారని తెలిపారు. మండల స్థాయి ర్యాంకులు సాధించిన మా పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులందరూ మంచి ఉత్తీర్ణత సాధించారని, దీనికి కారణమైన పాఠశాల ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ బందుగుల నారాయణరెడ్డి అభినందించారు.

నారాయణస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో అన్నదానం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని రాజుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన నారాయణస్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం సోమవారం అన్నదాత మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గిద్దలూరు నియోజకవర్గ వైసిపి నాయకులు కామూరి రమణారెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఈ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అన్నదాత కామూరి రమణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

చోడవరంలో టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని చోడవరం గ్రామానికి చెందిన 6 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. సోమవారం కనిగిరి తెలుగుదేశం ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కుమ్మరి కుంట సురేష్, ఏసురత్నం, గుడూరి రూబేను, బెజవాడ ఇశ్రాయిల్, గూడూరి సాల్మన్, మాల్యాద్రి తదితరులు మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి సారథ్యంలో కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్ నందు పార్టీలో చేరారు.

కొండేపి అభివృద్ధి బాధ్యత నాది

- ఆశీర్వదించి అండగా నిలవండి
- మంత్రి సురేష్
- భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు
- పాల్గొన్న ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి
- అడుగడుగునా భారీ స్పందన

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : కొండేపి నియోజకవర్గం అభివృద్ధి బాధ్యత నాది నన్ను ఆశీర్వదించి గెలిపించండి మీకు అండగా ఉంటా అంటూ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. సోమవారం ఆదిమూలపు సురేష్ నామినేషన్ సందర్భంగా శింగరాయకొండలోని స్థానిక పార్టీ కార్యాలయం నుంచి వేలాదిమంది కార్యకర్తలు, నాయకులతో వాహనాలతో ర్యాలీగా టంగుటూరు మీదుగా కొండేపి తహశీల్దారు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలోని శింగరాయకొండ, కొండేపి, జరుగుమల్లి, పొన్నలూరు, మర్రిపూడి మండలాల నుంచి వేలాది మంది పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముందుగా వైయస్ఆర్ విగ్రహానికి జ్యోతిరావుపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ర్యాలీలో ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కూడా వారితో కలిసి ఊరేగింపుతో వచ్చారు. దీంతో వైయస్ఆర్ సీపీ కార్యకర్తలు, నాయకులు మరింత ఉత్సాహంగా ముందుకు కదిలారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆదిమూలపు సురేష్ కలిసి వాహనంపై ఎక్కి అభివాదం చేశారు. పలుచోట్ల మహిళలు వీరిపై పూలవర్షం కురిపించి నుదిట తిలకం దిద్ది గుమ్మడి కాయలతో దిష్టి తీశారు. ర్యాలీలో వాహనంపై ఉన్న అభ్యర్థులు ఫ్యాన్ గుర్తు చూపించి వచ్చే ఎన్నికల్లో ఈ ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటూ ర్యాలీ ముందుకు సాగింది. అనంతరం కొండేపిలోని తహశీల్దారు కార్యాలయంలో ఆదిమూలపు సురేష్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండు సెట్లను వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సురేష్ మాట్లాడుతూ జగనన్న మీపై నమ్మకంతో కొండేపి అభ్యర్థిగా నిలబెట్టారని, నియోజకవర్గ ప్రజలు తనను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపంచాలని ఆకాంక్షించారు. గడిచిన ఐదేళ్లలో జగన్మోహన్‌రెడ్డి పేదల కోసం 2.50 లక్షల కోట్ల రూపాయలను నేరుగా బటన్ నొక్కి వారి అకౌంట్లలోకి జమ చేశారని, తెల్లవారకముందే అవ్వా తాతలకు పెన్షన్ ఇస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. దేశ చరిత్రలోనే అమలు చేయని గ్రామ స్వరాజ్యాన్ని సచివాలయాల రూపంలో ప్రభుత్వ సేవలు గ్రామాల వద్దకు చేర్చిన ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డిదేనని అన్నారు. గడిచిన ఐదేళ్లలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ముందుకు కొనసాగాలంటే మరోసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. తన నామినేషన్ సందర్భంగా స్వచ్ఛందంగా నియోజకవర్గంలోని మండలాల నుంచి తరలివచ్చిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి మీపై ఉన్న నమ్మకంతో నన్ను ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా నిలబెట్టారని నేను మీలో ఒకడినని అన్నారు. మీ ప్రేమ ఆదరాభిమానాలు చూస్తుంటే మరోసారి వచ్చేది జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనని స్పష్టంగా అర్థమవుతుంది. ఈ నియోజకవర్గంలో ఆదిమూలపు సురేష్‌ను, నన్ను మీ అక్కున చేర్చుకొని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి పోతుల సునీతతో పాటు నియోజకవర్గంలోని మండలాల జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైసీపీ అరాచక పాలనను ఓటుతో తరిమి కొట్టాలి

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి

విశాలాంధ్ర-పామూరు : అవినీతి, అరాచక వైసీపీ పాలనతో విసిగి చెందిన రాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కూటమి వైపు చూస్తున్నారని, వైసీపీని వీడి రోజు రోజుకి టిడిపిలోకి వలసలు పెరుగుతున్నాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు అన్నారు. సోమవారం మండలంలోని బొట్లగూడూరు లోని ఆయన నివాస గృహములో బోడవాడకి చెందిన 19 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి మండల టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లుతో కలసి పచ్చకండువలు కప్పి పార్టీలోకి సాదరంగా జనార్ధన్ రావు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జనార్ధన్ రావు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి ఐదు సంవత్సరముల పాలనలో ఏ వర్గానికి మేలు చేసింది లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి కొంటుపడిందన్నారు. అప్పుల ఊబిలో కూరకపోయినా ఆంధ్రప్రదేశ్ ని ప్రగతి ప్రథమలో నడవాలంటే మరోసారి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. రాబోయే ఎన్నికలలో వైసీపీని ఓటు ద్వారా తరిమికొట్టి ఎన్డీఏ కూటమికి పట్టం కట్టడం తథ్యమని జనార్ధన్ రావు దీమావ్యక్తం చేశారు. మే 13న జరుగు సార్వత్రిక ఎన్నికల్లో కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి ల సైకిల్ గుర్తు పై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుంటుపల్లి దశరథ రామయ్య, తెలుగు యువత నాయకులు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, యువ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు, తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు, మాజీ జెడ్పిటిసి హుసేన్ రావు యాదవ్,పిడుగు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో సత్తా చాటిన మార్కాపురం బాలుర ఉన్నత పాఠశాల

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : చక్కటి కృషితో, సమగ్ర విధానంతో అంకితభావం కల ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షతో, విద్యార్థుల అచంచల పట్టుదలతో పదవ తరగతి పరీక్షలనందు అత్యుత్తమ ఫలితాలు సాధించడం మార్కాపురానికే గర్వకారణం అని బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్ రెడ్డిపేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మొత్తం 254 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా అందులో 217 మంది విద్యార్థులు పాసయ్యారని. ఓవరాల్‌గా 85.4శాతం..ఇంగ్లీషు మీడియంలో 97% శాతం.., 128 మంది విద్యార్థులు మొదటి శ్రేణిలో పాసయ్యారని. 571 మార్కులతో జి.రంగశివ నాయుడు పాఠశాల స్థాయిలో ప్రథమంగా నిలవగా, 567 మార్కులతో మహమ్మద్ ఆలీ, ద్వితీయ స్థానాన్ని.. నరవరాజు 560 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారని, 500 పైన 21 మంది విద్యార్థులు 400 మార్కుల పైబడి 66 మంది సాధించడం సంతోషకరం అని ఆయన పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన జి.రంగశివ నాయుడును వారి తల్లి తండ్రులను పాఠశాల ఉపాధ్యాయులు.. సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

నామినేషన్ దాఖలు చేసిన ఉగ్ర, దద్దాల

నామినేషన్ దాఖలు చేస్తున్న ఉగ్ర

నామినేషన్ దాఖలు చేస్తున్న దద్దాల

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గ అసెంబ్లీకి తెదేపా, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, దద్దాల నారాయణ యాదవ్ వేరువేరుగా తమ అనుచరులతో కలిసి సోమవారం ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఆర్‌ఓ పాలపర్తి జాన్ ఇర్విన్ కు ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు. తెదేపా అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి కుటుంబ సభ్యులతో వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. ఉగ్రతతో పాటు ముక్కు కవిత, వై విజయలక్ష్మి, కుందూరు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. అలాగే వైసిపి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గపూర్, ఎంపీపీ దంతలూరి ప్రకాశం, జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి కలిసి నామినేషన్లు అందజేశారు.

పదవ తరగతి ఫలితాలలో శ్రీ గురు దత్త సంచలన ఫలితాలు

విశాలాంధ్ర-ఒంగోలు : 2024 పదవ తరగతి పరీక్ష ఫలితాలలో శ్రీ గురుదత్త విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యధికంగా 584, 576, 571 మార్కులతో తన సత్తా చాటారు కె పూర్ణచంద్ర 584 మార్కులు, గద్దం తేజశ్రీ 576 మార్కులు, నూక తోటి యశస్విని, బొల్ల తిరుమల రావు, ఎల్లవరపు అరవింద్ రెడ్డి 571 మార్కులు, అన్నపునేని రాహుల్ 569, గోలి జగన్మోహన్ రెడ్డి 566, ఉప్పుటూరి అభిలాష్ 566, చేజర్ల దుర్బేశ్వర్ 565, కొండ శ్రీ నందిని 565, ముద్ద సాని శ్రీ మణికంఠ 560 మార్కులతో ఉత్తమంగా నిలిచారన్నారు. 560కు పైగా మార్కులు 11 మంది, 550 కి పైగా మార్కులు 15 మంది, 540 పైగా మార్కులు 20 మంది, 5:30 కి పైగా మార్కులు 25 మంది, 520కు పైగా మార్కులు 27 మంది, 510 కి పైగా మార్కులు 32 మంది, 500 కు పైగా మార్కులు 38 మంది సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శ్రీ ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ నెల్లూరు వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి రామాంజనేయులు, సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ అభినందించారు.

నారాయణ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక ధారా వారి తోటలో ఉన్న ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను చాటారు. ఒంగోలు నగర స్థాయిలో 590మార్కులు సాధించి ముందంజలో ఉన్నారు. 100శాతం ఉత్తీర్ణత తో పాటుగా, 547 సగటు మార్కులు సాధించారు. లెక్కలు 100 వంద మార్కులు పదిమంది, తెలుగు వంద మార్కులు ఐదుగురు, సోషల్ వంద మార్కులు ఐదుగురు, సైన్స్ వంద మార్కులు ముగ్గురు విద్యార్థులు సాధించారు. నిర్వహించిన అభినందన సభలో ఏజీఎం, కోఆర్డినేటర్, ప్రిన్సిపాల్ వేదవతి, ఉపాధ్యాయులు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

సత్తా చాటిన రవీంద్ర భారతి విద్యార్థులు

విశాలాంధ్ర-ఒంగోలు : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఒంగోలు రవీంద్ర భారతి హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో తమ సత్తా చాటారు. 583 మార్కులతో బివిస్ శ్రావణ్ ప్రథమ సాధించారు. పరీక్షలకు 44 మంది విద్యార్థులు లాగా పదిమంది విద్యార్థులు 550 కి పైగా మార్కులు సాధించారు. 21 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం విశేషం. మ్యాస్ లో వంద మార్కులు ఐదుగురు విద్యార్థులు సాధించారు.

అట్టహాసంగా అన్నా నామినేషన్

భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు

విశాలాంధ్ర-మార్కాపురం : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పార్టీ కార్యకర్తలు, అభిమానులు ప్రజల ఆనందోత్సాల మధ్య నియోజకవర్గ వైసీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు సోమవారం ఉదయం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్‌అలిబేగ్, మునిసిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణలు పాల్గొన్నారు. అన్నా నామినేషన్ సందర్భంగా పట్టణంలోని సెవెన్‌హిల్స్ మండపం దగ్గర నుంచి దోర్నాల బస్టాండ్, పాత బస్టాండ్ మీదుగా పెద్ద ఎత్తున ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో నామినేషన్ కార్యక్రమానికి ప్రజలు హాజరయ్యారు. పాత బస్టాండ్ సెంటర్‌లో జరిగిన బహిరంగసభలో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు మాట్లాడుతూ ప్రజాసేవకోసమే రాజకీయాల్లోకి వచ్చానని, అవినీతికి, బంధు ప్రీతికి అవకాశం లేకుండా ప్రజాసేవకే అంకితం అవుతానని అన్నారు. ఎన్నికల్లో ఓడిపోతే శవమై తేలుతానని పేర్కొనడం మంచి పద్ధతి కాదని, గెలుపోటములను సమానంగా స్వీకరించే సత్తా ధైర్యం ప్రతి నాయకునికి ఉండాలని ఆయన టీడీపీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిపై విమర్శలు చేశారు. మార్కాపురం ఎమ్మెల్యే గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తేనే ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. సంక్షేమం అభివృద్దే ధ్యేయంగా ముందుకెళ్తున్న జగన్ ప్రభుత్వాన్ని ఆదరించాలని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ఓటర్లకు పిలుపునిచ్చారు. జగనన్న ఆశీస్సులతో మార్కాపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను అలాగే ఎంపీ అభ్యర్థి అయిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను మే 13వ తేదీ జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గత 15 సంవత్సరాలుగా నేను రాజకీయాల్లో కొనసాగుతున్నాని గిద్దలూరు నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి రెండుసార్లు గెలుపొందానని, ఎక్కడా కూడా ఒక్క రూపాయి డబ్బులు తీసుకోకుండా ప్రజల మధ్యనే నిరంతరం కొనసాగానని, అన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకే మార్కాపురం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని, మార్కాపురం పట్టణంలో గత 50 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్నాని, నాకు ప్రతి ఒక్కరూ సుపరిచితులేనని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సెక్రటరీ వైపాలెం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు వెన్నా హనుమారెడ్డి, మార్కాపురం, తర్లుపాడు మండలాల ఎంపీపీలు బండి లక్ష్మీదేవి, ఎస్ భూలక్ష్మి, వైసీపీ పట్టణాధ్యక్షులు మునిసిపల్ వైస్ చైర్మన్ ఎస్‌కె ఇస్మాయిల్, సీహెచ్ అంజమ్మ, వైసీపీ నాయకులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్, నారు బాపన్‌రెడ్డి, లయోలా చెంచిరెడ్డి, జవ్వాజి రంగారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్‌లు గుంటక సుబ్బారెడ్డి, గొలమారు శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ పానుగంటి మురళి, తదితరులు పాల్గొన్నారు. ఈ భారీ ప్రదర్శనకు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనేత డాక్టర్ అన్నా క్రిష్ణచైతన్య నాయకత్వం వహించారు.

పది ఫలితాల్లో 88.9 శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండలంలోని చినారికట్ల పెదారికట్ల కొనకనమిట్ల గొట్లగట్టు మర్రిపాలెం రేగడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొట్ల గట్టుకస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల వెలుగొండ గురుకుల కళాశాల చిన్నారి కట్ల సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో చదివిన 10వ తరగతి విద్యార్థుల ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో 88.9% మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ 1 ఎస్.కె దాంగే షరీఫ్ ఎంఈఓ 2 బి నరసింహారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నారి కట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 29 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 27 మంది విద్యార్థులు పాసయ్యారు. పెదారికట్ల పాఠశాల నుంచి 50 మంది విద్యార్థులు హాజరుకాగా 42 మంది పాసయ్యారు. కొనకన మిట్ల ఉన్నత పాఠశాల నుంచి 50 మంది హాజరు కాగా 42 మంది పాసయ్యారు. గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 123 మంది పరీక్ష హాజరు కాగా 122 మంది పాసయ్యారు. మర్రిపాలెం నుంచి 83 మంది హాజరు కాగా 64 మంది పాసయ్యారు రేగడిపల్లి పాఠశాల నుంచి 22 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 17 మంది పాసయ్యారు. గొట్లగట్టు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల నుంచి 43 మంది హాజరు కాగా 33 మంది పాసయ్యారు వెలుగొండ గురుకుల కళాశాల నుంచి 56 మంది హాజరు కాగా 44 మంది పాసయ్యారు చిన్నారి కట్ల సరస్వతీ విద్యా మందిర్ నుంచి 20 మంది పరీక్షలు రాయిగా 20 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు పేర్కొన్నారు.

నేను లోకల్..సురేష్ వలస పక్షి

టీడీపీ అభ్యర్థి స్వామి

విశాలాంధ్ర-మర్రిపూడి : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వలస పక్షి ఆదిములపు సురేష్‌కు బుద్ధి చెప్పి నియోజకవర్గ నుంచి తరిమికొట్టాలని నియోజకవర్గ ప్రజలకు టీడీపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి స్వామి పిలుపునిచ్చారు. మండలంలోని సన్నమూరు, గంజిపాలెం, నిమ్మాపురం, అంకేపల్లి, వల్లయపాలెం, రామయపాలెం, తంగళ్ళ, జగ్గరాజుపాలెం, నరసరాజుపాలెం, అయ్యప్పరాజుపాలెంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో సోమవారం స్వామి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా నియోజకవర్గంలో గ్రామ గ్రామాన తిరిగి సంక్షేమ అభివృద్ధి చేసింది ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీ అని చెప్పగలను. గతంలో దివంగత మంత్రి దామచర్ల ఆంజనేయులు హయాంలో గ్రామాలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించారన్నారు. ఆయన బాటలో 2014లో ఎమ్మెల్యేగా ఆయన నేను ప్రతి గ్రామానికి సిసి రోడ్లు, ఎల్ఈడి బల్బులు, ఇంటింటికి మరుగుదొడ్డి, ఇంటింటికి ఇంకుడు గుంతలు, ప్రతి గ్రామానికి స్మశానం, చెత్త సంబర కేంద్రాలు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. వైసీపీ అధికారం చేపట్టాక వాళ్ళు ఇసుక దోపిడీ, అక్రమ మద్యం అమ్మకాలు, భూ సెటిల్మెంట్లు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు వంటి ఎన్నో అరాచకాలు చేశారని స్వామి ఆరోపించారు. దామచర్ల మాగుంట కుటుంబాలు అభివృద్ధికి సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ అయితే, నేడు ఒంగోలు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థిగా, కొండపి ఎమ్మెల్యే అభ్యర్థిగా వాళ్ళ వాళ్ల నియోజకవర్గాల్లో చెల్లక ఇక్కడకు బదిలీపై వచ్చారన్నారు. మన యువ నాయకులు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ఎల్లప్పుడూ నియోజకవర్గ సంక్షేమం కోసం పరితపిస్తుంటాడని స్వామి తెలిపారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలిస్తే నియోజకవర్గానికి ఎక్కువ నిధులు తీసుకొచ్చి పెండింగ్లో ఉన్న సంగమేశ్వర ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు నియోజకవర్గానికి అవసరమైన సాగు తాగు నీరు సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థి స్వామికి ప్రతి గ్రామంలో మహిళలు పెద్దలను త్వరలో వచ్చి హారతులు బట్టి స్వాగతం పలికారు. మండల పార్టీ అధ్యక్షులు నర్రారెడ్డి, నరసింహారావు, ఎర్రమోతు శ్రీనివాసులు, వీరనారాయణ, హనుమారెడ్డి తరలివచ్చారు.

అట్టహాసంగా ఆనందబాబు నామినేషన్

విశాలాంధ్ర - వేమూరు : వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నక్కా ఆనంద్‌బాబు నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. పార్టీ శ్రేణులతో భారీగా ర్యాలీ నిర్వహించి సోమవారం రిటర్నింగ్ అధికారి ముందు నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం 10.30 గంటలకు వేమూరు ఎన్టీఆర్ పురవేదిక నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడినుండి దళిత కాలనీల మీదగా మెయిన్ రోడ్డుకు చేరుకుని స్వర్గీయ బాబు జగ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాల వేశారు. కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరి 1.30 గంటలకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఆయనతో పాటు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్,కత్తెర సురేష్ కుమార్,జనసేన సమన్వయకర్త ఉసా రాజేష్,అమృతలూరు మాజీ ఎంపీపీ గొట్టిపాటి పూర్ణ కుమారిలు ఉన్నారు.నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. కొల్లూరు,భట్టిప్రోలు మండలాల నుండి మోటార్ సైకిళ్ల ద్వారా ర్యాలీగా తరలివచ్చారు.వేమూరు మెయిన్ రోడ్‌లోను ఎన్టీఆర్ పురవేదిక రోడ్‌లోను టీడీపీ శ్రేణులు కథనోత్సాహంతో ర్యాలీ నిర్వహించారు. వేమూరులోనిరోడ్లన్నీ టీడీపీ శ్రేణులతో నిండిపోయాయి,మెయిన్ రోడ్డు నుంచి పాదయాత్రగా వెళ్లి నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ కార్యక్రమం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నాలుగో పర్యాయం నామినేషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు.తెలుగుదేశం పార్టీ, జనసేన ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగుతున్నట్లు తెలియజేశారు.గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందన్నారు.నూతనంగా ఏర్పడిన రాష్ట్రం చంద్రబాబు ద్వారానే అభివృద్ధి జరుగుతుంది ప్రజలు గ్రహించారని గుర్తుచేశారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేశారని చంద్రబాబు నాయుడు పాలనలో జరిగిన అమరావతి అభివృద్ధిని నిట్ట నిలువునా కూల్చారని విమర్శించారు. నామినేషన్ కార్యక్రమానికి ఐదు మండలాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

పర్చూరు తరలి వెళ్లిన పసుపు సైనికులు

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నామినేషన్ మహోత్సవ కార్యక్రమానికి పసుపు సైనికులు యద్దనపూడి మండలం నుండి భారీగా తరలి వెళ్లారు. మండలంలోని పెద్దనపూడి, హేమజల,చింతపల్లిపాడు,అనంతవరం,ఇంజనంపాడు,గన్నవరం,పోలూరు, జాగర్లమూడి,దసర గ్రామాల నుండి సుమారు వంద కార్లు ద్విచక్ర వాహనాలులో భారీగా తరలి వెళ్లారు.నామినేషన్ మహోత్సవం జాతరను తలపించింది.పసుపు మయంగా మారింది,ఎమ్మెల్యే ఏలూరికి జననీరాజనం కదిలొచ్చిన ఊరువాడలతో రోడ్లు కిక్కిరిసినవి.అడుగడుగునా కార్యకర్తలు, నాయకులు పూల వర్షం.వేలాదిగా తరలివచ్చిన తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలతో కోలాహలంగా మారింది.యద్దనపూడిలో టీడీపీ నాయకులు కనపర్తి నాగేశ్వరరావు ఎమ్మెల్యే ఏలూరికి గజ పూలమాల వేశారు. యనమదలలో ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద, జాగర్లమూడిలోని మహంకాళి అమ్మ వారి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్లపనేని రంగయ్య చౌదరి,కనపర్తి నాగేశ్వరరావు,గుదే తారక రామారావు,రావిపాటి సీతయ్య,వజ్జా సుబ్బరామయ్య,కొరటాల వంశీకృష్ణ,కోయ సతీష్,కర్లపూడి నారాయణ స్వామి,సింగ్ చంద్రశేఖర్,ఈరవనేని వాసు,ఈదల అనిల్ కుమార్,నూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ,కొండల రాయుడు,సతీష్, నిమ్మల సాంబశివరావు,పెంట్యాల వెంకటరావు, సోమేపల్లి బాబు, నాయకులు,కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు

ప్రతిభ చాటిన గ్రామీణ ఆణిముత్యాలు

విశాలాంధ్ర - బల్లికురవ : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో బల్లికురవ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామీణ ఆణిముత్యాలు తమవిశేష ప్రతిభ తో అత్యుత్తమ మార్కులు సాధించారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ కార్పొరేట్ పాఠశాల లను తలదన్నే రీతిలో అత్యుత్తమ మార్కులు సాధించారు.సోమవారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలోని కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న కొండాయపాలెం గ్రామానికి చెందిన జి.లక్ష్మీ లావణ్య 585 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించగా,బల్లికురవ పాఠశాలలో చదువుతున్న మల్లయ్యపాలెం గ్రామానికి చెందిన సి. హెచ్ జతిన్ 582 మార్కులు సాధించి ద్వితీయ స్థానం సాధించగా కొనిదెన పాఠశాలలో చదువుతున్న అంజనీ కుమారి 567 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు.బల్లికురవ పాఠశాలలో 60మంది విద్యార్థులు పరీక్ష రాయగా 55 మంది, కొమ్మినేనివారిపాలెం పాఠశాలలో 24 మంది పరీక్ష రాయగా 22 మంది, కొనిదెన పాఠశాలలో 54 మంది పరీక్ష రాయిగా 50 మంది,కొప్పెరపాడు పాఠశాలలో 89 మంది పరీక్ష రాయిగా 86 మంది,అంబడిపూడి పాఠశాలలో 44 మంది పరీక్ష రాయగా 43 మంది,ఉప్పుమాగులూరు పాఠశాలలో 60 మంది పరీక్ష రాయగా 59 మంది,వైదన పాఠశాలలో 47 మంది పరీక్ష రాయిగా 45 మంది, కూకట్లపల్లి పాఠశాలలో 20 మంది పరీక్ష రాయగా 14 మంది,కేజీబీవీలో 41 మంది పరీక్ష రాయగా 40 మంది పరీక్షలలో పాసయ్యారు.మండల పరిధిలో మొత్తం 439 మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం,తెలుగు మీడియంలో పరీక్షలు రాయగ 414 మంది పాసయ్యారు.మండల పరిధిలో మొత్తం 94శాతం ఉత్తీర్ణత సాధించగా, అమ్మాయిలు 94 శాతం అబ్బాయిలు 94 శాతం ఉత్తీర్ణత సాధించారు.అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పలువురు అభినందనలు తెలియజేశారు.

భారీ జన సందోహంతో

హనిమిరెడ్డి నామినేషన్

విశాలాంధ్ర-అద్దంకి: అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పానెం హనిమిరెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు.ముందుగా శింగరకొండ శ్రీప్రసన్నాంజనేయ స్వామి,లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి నామినేషన్ పత్రాలపై సంతకాలు చేసిన అనంతరం భారీ ర్యాలీగా శింగరకొండ రోడ్డులోని పార్టీ కార్యాలయానికి చేరుకున్న హనిమిరెడ్డికి పార్టీ నాయకులు,అభిమానులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి భారీ జనసంద్రం నడుమ ప్రజలకు, అభిమానులకు అభివాదం తెలుపుతూ ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని ఎన్నికల రిటర్నింగ్ అధికారి టివి,సునీల్‌కు నామినేషన్ పత్రాలను సమర్పించారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర-కొల్లూరు: పదో తరగతి పరీక్షా పలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ పలితాలు సాధించారు. మండలంలోని నాలుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పరీక్షలకు హాజరైన విద్యార్థుల్లో కొల్లూరు బాలికోన్నత పాఠశాలకు చెందిన కె. ప్రేమలత అత్యధిక మార్కులు 588 సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించింది. ఇదే పాఠశాలలోని టి. అక్షిత 563, ఎస్‌కె. కరీష్మ 557 మార్కులు సాధించి ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. కొల్లూరు బాలురోన్నత పాఠశాలకు చెందిన కె. చరణ్‌సాయి 559, డి. రామకృష్ణ 537, ఎం. జాన్‌తేజ 537 మార్కులతో పాఠశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. మంలపరిధిలోని అనంతవరం పాఠశాలకు చెందిన కె. రోహిత్ 562, ఎ. అర్చన 495, ఎ. అమూల్య 494 మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలవగా, దోనేపూడి ఉన్నత పాఠశాలకు చెందిన వి. హిమశ్రీ 573, కె. బ్యూల 540, బి. పావని 518 మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు.

పరీక్షా పలితాల్లో రాణించిన విద్యార్థులను ఉపాధ్యాయులతోపాటు, గ్రామ పెద్దలు అభినందించారు.

సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగు

- కూటమి అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మినీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో పేద జీవితాల్లో వెలుగు రానున్నది అని టీడీపీ,భాజపా,జనసేన పార్టీల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య అన్నారు. ప్రజాగళం ఎన్నికల శంఖారావం మండలంలోని బోయినవారిపాలెం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంపూర్ణ మద్యపానినిషేధం చేస్తానని జగన్ మద్యం అమ్మకాల ద్వారా లక్ష కోట్లు లూటీ చేశారన్నారు.రాష్ట్ర అభివృద్ధి,మన ప్రాంత అభివృద్ధి కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని తెలిపారు.తెదేపా అధికారంలోకి వస్తే మహిళలకు దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందన్నారు.ప్రతి రైతుకు ఏడాదికి పెట్టుబడి ఖర్చు కింద రూ.20వేల ఆర్థిక సహాయం అందించే బాధ్యత టీడీపీ తీసుకుంటుందన్నారు.పారిశ్రామికంగా ఏపీ పూర్తిగా వెనకబడి, చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేవన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెన్షన్ రూ.4 వేలు అందిస్తామని,వాలంటీర్లకు నెలకు పదివేల రూపాయలు వేతనంగా ఇవ్వనున్నట్లు తెలిపారు.చీరాల మండలం గాంధీనగర్,కొత్తపాలెం పంచాయితీలలో కొత్తగా ఓటు హక్కు పొందిన యువత తెదేపా కార్యాలయంలో కొండయ్యకు మద్దతు ప్రకటించారు.పందిళ్లపల్లి గ్రామ పంచాయతీలో తెదేపా మహిళా నాయకురాలు సజ్జ హేమలత,యువ నాయకురాలు శివ నారాయణి దేవి ఇంటింటికి తిరిగి,కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. టీడీపీ, జనసేన,భాజపా పార్టీల నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జై భారత్ పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు



విశాలాంధ్ర - వేమూరు : జై భారత్ పార్టీ అభ్యర్థిగా దూరు భాగ్యరాజ్ సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.సోమవారం 12 గంటలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ దాఖలు అనంతరం రిటర్నింగ్ అధికారి అభ్యర్థిచే ప్రమాణ పత్రం చదివించారు.పార్టీ శ్రేణులతో ర్యాలీగా రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకుని భాగ్యరాజ్ నామినేషన్ పత్రాలు సమర్పించారు.

టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలోని ఒకటో వార్డు కంకణాల బాలమ్మతో పాటు సుమారు 15మందితో వైసీపి నుండి టీడీపిలోకి చేరారు.గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి లేదని తెలుగుదేశంతోనే రాష్ట్రాభివృద్ధి వృద్ధి సాధ్యమన్నారు.ప్రజాసేవకుడు వేగేశన నరేంద్ర వర్మని గెలిపించుకుంటేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. నల్లమోతువారిపాలెం నుండి బిసాబతుని గోపి ఆధ్వర్యంలో 50మంది వైసీపి నుండి టీడీపిలోకి చేరారు. బాపట్ల మండలం,బేతపూడి గ్రామం నుండి రెడ్డి సామాజిక వర్గం నుండి 13 మంది యువకులు మాజీ మండల అధ్యక్షులు కావూరి శ్రీనివాస్ రెడ్డి, బేతపూడి గ్రామ పార్టీ ఆధ్వర్యంలో వైసీపి నుండి టీడీపిలోకి చేరారు.నియోజకవర్గ టీడీపి,జనసేన,బీజేపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ 12మందికి టీడీపి పార్టీ కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు.జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ చేతులమీదుగా ఒకరికి జనసేన పార్టీ కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణ 29వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవ సహాయం వైసీపిని వీడి టీడీపిలోకి చేరారు.బాపట్ల నియోజకవర్గ టీడీపి,జనసేన,బీజేపి కూటమి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ పార్టీ కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

నేడు వేగేశన నామినేషన్

విశాలాంధ్ర - బాపట్ల : నియోజకవర్గం టీడీపీ,జనసేన,బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు.ఉదయం 7.00 గంటలకు పిట్టలవానిపాలెం మండలం అల్లూరు శ్రీ లక్ష్మీనరసింహస్వామీ గుడి ప్రత్యేక పూజలు చేసి అల్లూరు, ఖాజీపాలెం, పిట్టలవానిపాలెం,చందోలు,రెడ్డిపాలెం,బిదారుదిబ్బ,బుద్దాం, కర్లపాలెం,నందిరాజు తోట,బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్, దరివాదకొత్తపాలెం, శ్రీనివాస్ సినిమా హాల్,గడియార స్తంభం,బాపట్ల పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నామినేషన్ వేస్తారు. టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వేగేశన పిలుపునిచ్చారు.

'పది' ఫలితాల్లో మన విద్యా స్కూల్ విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 2024 సంవత్సర పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పట్టణంలోని మన విద్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని 549 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్‌గా నిలిచి ప్రతిభ కనపరిచింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎన్. ప్రకాశరావు మాట్లాడుతూ పది ఫలితాలలో తమ విద్యార్థిని బెజ్జం సంజన (స్వెల్లి) 549 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.అదే విధంగా 548 వి.శివ సాయి శశాంక్ అనే విద్యార్థి 548,ఎన్.గోపి రవీంద్ర 536,కె.సంజన 516లు సాధించారన్నారు.ఈ సందర్భంగా స్కూల్ ఫస్ట్ వచ్చిన బెజ్జం సంజన ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయగ అధ్యాపక సిబ్బంది అందరూ స్వీట్ తినిపించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.అంతేగాక 400 పైబడి మార్కులు సాధించిన వారు మరో 12 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. విద్యార్థులను క్రమశిక్షణతో చదువిస్తూ తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు చేరుకునేలా ప్రోత్సాహిస్తున్న ప్రిన్సిపాల్ కె.నరసింహరావును అభినందించారు.

'పది' ఫలితాల్లో కేజిఎం విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - చీరాల : పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించామని కేజిఎం గరల్స్ హైస్కూల్ చీరాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. కృష్ణమోహన్ రావు అన్నారు. ఈ సందర్భంగా కృష్ణమోహనరావు మాట్లాడుతూ కేజిఎం పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షలకు 189 మంది హాజరవ్వగా 178 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు.స్కూల్ ఫస్ట్ షేక్ మోతి 583 సెకండ్ సయ్యద్ సమీనా 579 థర్డ్ షేక్ ఖతిజాబి 572 ఫోర్త్ తాటికొండ జోష్న 571లు మార్కులు సాధించారన్నారు.550 మార్కులు పైన వచ్చినవారు 8 మంది, 500 మార్కులు పైన వచ్చిన వారు 37 మందని మెరుగైన ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు.

నిష్పక్షపాతంగా ఓటు వేయాలి

- జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజాస్వామ్యంలో జాతి,కుల,మతాలకు అతీతంగా ఎన్నికల ప్రభావాన్ని నిలబెట్టేలా నిష్పక్షపాతంగా ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి. రంజిత్ బాషా అన్నారు.స్వీప్ (ఓటు హక్కు అవగాహన కార్యక్రమం) కార్యక్రమం సోమవారం బాపట్ల మునిసిపల్ కార్యాల యంలో జరిగింది. ఓటర్లను చైతన్య పరిచేందుకు ఈవీఎం యంత్రం నమూనాతో ప్రత్యేకంగా రూపొందించిన ఓటర్ అవేర్నెస్ ఎలక్షన్ ఎయిర్ బెలూన్‌ను జిల్లా ఎన్నికల అధి కారి,కలెక్టర్ రంజిత్ బాషా ఆవిష్క రించారు.ఓటు హక్కు విలువను చాటి చెప్పేలా గాలిలోకి ఎగిరే బెలూన్‌ను ఆయన ఎగురవేశారు.అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తొలి సంతకం చేసి ప్రారంభించారు.దేశ పౌరులమైన మనందరికీ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిర్భయంగా సద్వినియోగం చేసుకుంటానని ఓటర్లతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు.ఓటు మన భవిష్యత్తును మార్చేస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని రంజిత్ బాషా అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సి.హెచ్ సత్తిబాబు,స్వీప్ జిల్లా నోడల్ అధికారి వై.పిచ్చిరెడ్డి, ఐటి నోడల్ ఆఫీసర్ విష్ణు,మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్,మండల తహసిల్దార్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిల ఆటకట్టిచేందుకే సమర్ధ్ యాప్

- రాష్ట్రంలో తొలిప్రయత్నం చేసిన బాపట్ల ఎస్పీ
- ఒక్కబటన్‌తో 2 వేల మంది సిబ్బంది అలర్ట్

విశాలాంధ్ర - బాపట్ల : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో జిల్లాలో ఆకతాయిల ఆటకట్టించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించటమే సమర్ధ్ యాప్ లక్ష్యమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. రాష్ట్రంలో తొలి ప్రయత్నంగా బాపట్ల ఎస్పీ సమర్ధ్ యాప్‌ను సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ ఎన్నికలలో అల్లర్లు జరగకుండా నివారించేందుకు స్మార్ట్ అండ్ క్విక్ పోలీసింగ్ కోసం సమర్ధ్ (సెక్యూరిటీ అరెంజ్మెంట్ మ్యాపింగ్ అనాలసిస్ రస్పాన్స్ ట్రాకింగ్ హబ్) మొబైల్ యాపను రూపొందించామన్నారు. సిబ్బంది యొక్క లోకేషన్లను ట్రాక్ చేయడానికి, సమస్యాత్మక, సాధారణ పోలింగ్ కేంద్రాలను గుర్తించడానికి, యాప్ నుండి నేరుగా కంట్రోల్ రూముకు కాల్ చేయడానికి, సమస్యాత్మక ప్రాంతాలకు తక్షణమే పోలీస్ బలగాలు చేరుకోవడానికి, శక్తివంతమైన, బలమైన అప్లికేషన్ గా పనిచేస్తుందన్నారు. జిల్లాలోని పోలీస్ అధికారులు సిబ్బంది యొక్క వివరాలు, మొబైల్ నెంబర్స్ యాప్ నందు పొందుపర్చడం జరిగిందన్నారు. సిబ్బంది రియల్ టైమ్ లోకేషన్ ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేస్తూ పోలింగ్ కేంద్రాల యొక్క వివరాలు స్పష్టంగా పొందుపరచామన్నారు. అక్కడికి ఏ విధంగా చేరుకోవాలి అనేది గూగుల్ మ్యాప్ ద్వారా నావిగేషన్ చేసుకోవచ్చు. పోలింగ్ కేంద్రం వద్ద ఏ పోలీస్ అధికారి విధులు నిర్వహిస్తున్నారు అనే విషయాలను తెలుసుకొని యాప్ ద్వారానే కాల్ చేసి వారితో మాట్లాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, ఎస్.బి సిఐ వి. మల్లికార్జునరావు, ఎలక్షన్ సెల్ సిఐ కె. శ్రీనివాసరెడ్డి, డీసీఆర్ బి సిఐ పి.బాలమురళీకృష్ణ, ఐటీ కోర్ ఎస్ఐ నాయబ్ రసూల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాపట్ల అభివృద్ధి కోన రఘుపతితోనే సాధ్యం

- సినీ రచయిత కోన వెంకట

విశాలాంధ్ర - కర్లపాలెం : నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లా అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా మరల కోన రఘుపతి గెలవాలని ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ స్పష్టం చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని యాజలి గ్రామంలో ఆయన ఇంటింటికి తిరిగి తన బాబాయ్ బాపట్ల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి తరఫున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జరగబోయే ఎన్నికలు పేదవాడికి పెత్తందారులకు మధ్య జరుగుతుందని పెత్తందారులంతా ఏకమై పేదవాడికి జరిగే మేలును అడ్డుకుంటున్నారని ప్రజలందరూ గమనించాలన్నారు.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు మరొకసారి పట్టం కట్టబోతున్నారన్నారు.రాష్ట్రంలో పేదవాడిని నవరత్నాలు అనే పథకాల ద్వారా ఆదుకొని ఆర్థికంగా చేయూతనిచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.తామంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా కోన రఘుపతిని ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు.ఆయన వెంట ఎంపీపీ వనజ, ఉపాధ్యక్షుడు కాగిత బుల్లియ్య,సర్పంచులు భాను ప్రసాద్,అంకమ్మ ఎంపిటిసిలు ఆసిఫ్,పేరాల సురేష్ మాజీ జడ్పిటిసి శివారెడ్డి నాయకులు బెనర్జీ,తాజ్, శ్యాం బాబు యాకోబు, ఇమ్రాన్ రవి ప్రసాద్ లక్ష్మారెడ్డి, జోగి బుజ్జిబాబు,మల్లెల ప్రమోద్ పాల్గొన్నారు.

జై భీమ్ భారత్ పార్టీ పార్లమెంట్ అసెంబ్లీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జై భీమ్ రావు భారత్ పార్టీ తరుపున మాజీ న్యాయమూర్తి జై భీమ్ భారత్ పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం బాపట్ల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా బడుగు భరత్ బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా పర్రె కోటయ్య నామినేషన్ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది..తొలుత పట్టణంలోని రైల్వేస్టేషన్ వద్ద గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు,రేపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దోవ రమేష్ రాంజీ లు,తదితరులు పాల్గొన్నారు.

నేడే ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ బహిరంగసభ

విశాలాంధ్ర - చీరాల : దేశాభివృద్ధి ఇండియా కూటమితోనే సాధ్యమని సిపిఐ ఏరియా కార్యదర్శి చిరమల ప్రకాష్ అన్నారు.మంగళవారం చీరాల పట్టణంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సోమవారం సిపిఐ ఏరియా కార్యదర్శి చిరమల ప్రకాష్ మీడియా మిత్రులకు ప్రకటన విడుదల చేశారు. నేడు చీరాలలో ఇండియా కూట మి ఆధ్వర్యంలో జరిగే ర్యాలీ,బహిరంగ సభకు పీసీసీ అధ్యక్షురాలు షర్మిల,సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జేడీ శీలంలు పాల్గొంటారని చీరాల నియోజకవర్గ ప్రజలు పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.

టీడీపీలో చేరిన డొక్కు షర్మిల

విశాలాంధ్ర - నిజాంపట్నం : తెలుగుదేశం పార్టీ విధివిధానాలు నచ్చి నిజాంపట్నం మండలం పల్లపట్ల మాజీ సర్పంచ్ అంగిరేకుల కృష్ణమూర్తి కుమార్తె డొక్కు షర్మిల తెలుగుదేశం పార్టీలో చేరారు.సోమవారం ఆమె రేపల్లె కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ రాష్ట్ర నాయకులు పంతాని మురళీధరరావు, గూడపాటి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, టీడీపీ మండల అధ్యక్షులు ఓగిబోయిన వెంకట్, కొలసాని రాము, మరక ముసలయ్య పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో ప్రతిభ చాటిన గ్రామీణ విద్యార్థులు

విశాలాంధ్ర - యద్దనపూడి : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వర రావు అన్నారు.అత్యుత్తమ మార్కులు గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని జే.రోజాశ్రీ 574 మార్కులు సాధించిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 76 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 76 మంది ఉత్తీర్ణులయ్యారని, యద్దనపూడి ఉన్నది పాఠశాలలో 53 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 51మంది ఉత్తీర్ణులయ్యారని,అనంతవరం ఉన్నత పాఠశాలలో 29 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 29 మంది ఉత్తీర్ణులైన అనంతవరం ఉన్నత పాఠశాలలో 29 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 29 మంది ఉత్తీర్ణులయ్యారని,గన్నవరం ఉన్నత పాఠశాలలో 22 మంది పరీక్షకు హాజరు కాగా 17మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని,పూనూరులో 42 మందికి 36 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని జాగర్లమూడిలో పదిమందికి ఏడుగురు ఉత్తీర్ణులయ్యారని పోలూరులో 6 మంది విద్యార్థులు హాజరుకాగా ఆరు గురు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు.

కాంగ్రెస్ ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా 'ఈదా'

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఈదా సుధాకర్ రెడ్డి ని నియ మించారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి చేతుల మీదుగా 'ఏ ఫామ్ ని ,బి "ఫామ్ ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఈదా మాట్లాడుతూ పార్లమెంటు అభ్యర్థిగా రావడానికి కృషిచేసిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి,రాహుల్ గాంధీకి ,పిసిసి అధ్యక్షురాలు అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డికి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థిగా నాగలక్ష్మీ

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఒంగోలు నగర ఆ పార్టీ అధ్యక్షురాలు తురకపల్లి నాగలక్ష్మీ ఎంపికయ్యారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి చేతుల మీదుగా బి "ఫామ్ ని అందుకున్నారు.ఈ సందర్భంగా నాగలక్ష్మీ మాట్లాడుతూ పార్లమెంటు అభ్యర్థిగా రావడానికి కృషిచేసిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి,రాహుల్ గాంధీకి ,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

రేపల్లె కాంగ్రెస్ అభ్యర్థిగా మోపిదేవి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రేపల్లె: రేపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మోపిదేవి శ్రీనివాసరావు ఎన్నికల బరిలోకి దిగను న్నారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి మోపిదేవి శ్రీనివాసరావును నియమిస్తూ ప్రకటన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు,జగన్మోహన్ రెడ్డి,భారత ప్రధాని నరేంద్ర మోడీకి దాసోహం చేస్తున్నారన్నారు. .సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఆదాని, అంబానీ బడ వ్యాపారస్తులకు కొమ్ము కాస్తూ కార్మిక చట్టాలను నిర్వీ ర్యం చేస్తుందన్నారు. రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టు ముక్కల బాలాజీ,సీపీఎం రేపల్లె ఏరియా కార్యదర్శి సిహెచ్ మండలాల్, నారా యణ,బడుగు జకో,ఓబిసి జనరల్ సెక్రెటరీ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ,వైసీపీలకు ఓట్లువేస్తే...డ్రైనేజీలో వేసినట్లే

- ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిల

కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేస్తున్న నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అడుసు మల్లి కిషోర్‌బాబును,ఎంపి అభ్యర్థి జెడి, శీలంను అత్యధిక మెజారిటీతో గెలిపించా లని ప్రజలకు షర్మిల విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థులు జెడి,శీలం,అడుసుమల్లి కిషోర్,సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు శింగరకొండ,సీపీఎం కార్యదర్శి సీహెచ్,గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అద్దంకి : టీడీపీకి,వైసీపీకి ఓట్లువేస్తే..ఆఓట్లు డ్రైనేజీలో వేసినట్లేనని ఏపీసీసీ అధ్యక్షు రాలు వైఎస్,షర్మిల అన్నారు.సోమవారం బాపట్ల జిల్లా అద్దంకి పట్టణంలో వైఎస్, షర్మిల ఏపి న్యాయ్ యాత్ర నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన రోడ్‌షోలో వైసీపీ ప్రభు త్వంపై ఆమె విరుచుకుపడ్డారు.రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురావడంలో జగన్ ఘోరంగా విఫలం చెందారన్నారు. ముఖ్యమంత్రి జగన్,ప్రతిపక్ష నేత చంద్రబాబు బిజెపితో అంటకాగుతున్నారని ధ్వజమెత్తారు.ఎన్నికల ముందు 2లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన జగన్ ఐదేళ్లలో ఒక్క ఉద్యోగమైనా ఇచ్చాడా అని నిలదీశారు.మళ్ళీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకుపోతాడన్నారు.గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు కొట్టుకు పోతే గేట్లు పెట్టలేని ఈదద్దమ్మ ముఖ్యమంత్రి మనకు అవసరమా అని ధ్వజమెత్తారు.జగన్ ఐదేళ్ళ పాలనలో రాష్ట్ర ప్రజల చేతికి చిప్ప మాత్రమే మిగిలిందన్నారు. వచ్చే ఎన్నికల్లో

అశేష జనవాహిని మధ్య గొట్టిపాటి లక్ష్మి నామినేషన్

విశాలాంధ్ర-దర్శి : దర్శిలో సోమవారం దర్శి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి అశేష జన వాహిని మధ్య మధ్యాన్నం 2గంటలకు నామినేషన్ వేశారు. నామినేషన్ సందర్భంగా రాజంపల్లి అంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కురిచేడు రోడ్డు టిడిపి కార్యాలయం నుండి భారీ ర్యాలీగా అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవి, మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, పామిడి రమేష్, గోరంట్ల రవి కుమార్, నారపుశెట్టి పిచ్చయ్య, లతో కలిసి నామినేషన్ కి తరలివెళ్లారు ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చె న్నాయుడు, జాతీయ కార్యవర్గ సభ్యులు నారా లోకేష్ లు తమ కుటుంబం పై ఉన్న గౌరవం మరియు నమ్మకంతో దర్శి అసెంబ్లీ టిక్కెట్ కేటాయించి బి ఫాం అందజేసి నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. దర్శి నియోజకవర్గంలో మొట్టమొదటి మహిళా అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని కావున రానున్న సాధారణ ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు రానున్న రోజుల్లో దర్శి లోనే స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడతారని అన్నారు నియోజకవర్గంలోని సమస్యలను పరిష్క

రించేందుకు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలతో అలాగే అద్దంకి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఆశీస్సులతో నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని చెప్పారు నామినేషన్ కార్యక్రమం సందర్భంగా దర్శి ప్రధాన కూడలి కార్యకర్తల సమూహంతో పసుపు మయమైనది. మండుటెండను సైతం లెక్కచేయకుండా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చినందుకు అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్ర మంలోగొట్టిపాటి భరత్,వంగవీటి రాధాకృష్ణ,జనసేన నాయకులు బొట్టుకు రమేష్ బాబు, వరికూటి నాగరాజు వివిధ మండలాల ఇన్‌ఛార్జిలు సర్పంచులు ఎంపీటీసీలు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో నారాయణ స్కూల్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - రేపల్లె : ఎస్.ఎస్.సి బోర్డు సోమవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో రేపల్లె పట్టణంలోని నారాయణ స్కూల్ విద్యార్థి ఎస్. సంజయ్ కుమార్ 600 మార్కులకు 589 మార్కులు సాధించి రేపల్లె టౌన్ ఫస్ట్‌గా నిలిచారు.టౌన్ సెకండ్ మౌంట్ ఫోర్ట్ హైస్కూల్‌కు చెందిన శ్రీసంధ్య 586 మార్కులతో టౌన్ సెకండ్ వివేకానంద విద్యా విహారకు చెందిన కీర్తన ప్రియ 578 మార్కులకు టౌన్ థర్డ్ పొందినట్లు ఆయా విద్యా సంస్థల డైరెక్టర్లు తెలిపారు.ఓల్డ్ టౌన్‌లోని మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన డి.స్వాతి 600కు 573 మార్కులతో స్కూల్ ఫస్ట్ కే.త్రివేణి 571 మార్కులతో ద్వితీయ స్థానంలో పొందినట్లు హైస్కూల్ హెచ్ఎం శ్రీదేవి తెలిపారు.

విజయరెడ్డి మృతి

- మాగుంట కుటుంబంలో విషాదం
- నేడు నెల్లూరులో అంత్యక్రియలు
- నివాళులు అర్పించిన ఎంపీ మాగుంట

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : మాగుంట కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. తెలుగుదేశం పార్టీ తరపున ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుండగా సోమవారం ఉదయం అనుకోకుండా చెడు విషాద వార్తను వినాల్సి వచ్చింది. మాజీ పార్లమెంట్ సభ్యులు మాగుంట సుబ్బరామిరెడ్డి కుమారుడు మాగుంట విజయరెడ్డి మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నెల్లూరులోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం ఉదయం ఆయన మృతి చెందారు. దీంతో ప్రచారంలో ఉన్న మాగుంట శ్రీనివాసరెడ్డి తన తనయుడు రాఘవరెడ్డి కుటుంబ సభ్యులు హుటా హుటిన నెల్లూరు చేరుకున్నారు. మాగుంట విజయరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మరోపక్క ఒంగోలులోని తమ కార్యాలయంలో మాగుంట విజయరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఘనంగా కామ్రేడ్ హనీఫ్ 33వ వర్ధంతి

- నేటి తరానికి ఆదర్శ కమ్యూనిస్టుగా హనీఫ్

విశాలాంధ్ర-కనిగిరి : ప్రజా సమస్యలే ఎజెండాగా మలుచుకుని సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పోరాటాలు చేసి విజయం సాధించిన నిస్వార్ధ ప్రజా సేవకుడు కామ్రేడ్ సయ్యద్ హనీఫ్. కమ్యూనిస్టు పార్టీలో నీతి నిజాయితీగా నేటి తరానికి ఆదర్శ ఉద్యమకారుడిగా నిలిచిన సయ్యద్ హనీఫ్ సేవలు చిరస్మరణీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. రవీంద్రబాబు, సిపిఐ సీనియర్ నాయకులు బ్యంగి సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం కామ్రేడ్ సయ్యద్ హనీఫ్ 33వ వర్ధంతి వేడుకలు దర్శి చెంచయ్య భవనంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హనీఫ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హనీఫ్ చేసిన పోరాటాలను.. ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. నేటితరం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, నాయకులు హనీఫ్ ఆశయ సాధనకు కృషి చేయాలని, నేటితరం యువకులు హనీఫ్ ను ఆదర్శంగా తీసుకొని ఉద్యమాల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్, సయ్యద్ మౌలాలి,జీపి రామారావు,డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, ఖాసీం వలీ, షరీఫ్,ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు పుట్ట సుబ్బారావు, ఏఐటియుసి నాయకులు పవన్, నాసర్, సయ్యద్ తాజుద్దీన్, అశోక్ , ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇస్రాఫ్, గఫూర్, అంజి , ప్రజాసంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కర్లపాలెం : కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎల్లప్పుడు ముందుంటుందని ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి అన్నారు.మండలంలోని పేరలి పంచాయితీ మల్లెలవారిపాలెం గ్రామంలో గ్యాస్ లీక్ అయి పూర్తిగా గృహం దగ్ధం అయ్యి కట్టుబట్టలతో ఉన్న బాధితులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా సోమవారం రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్ర మంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు మద్దిబోయిన గోపి,కార్యదర్శి బత్తుల సురేష్, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు,సభ్యులు కందుల శ్రీకాంత్, షేక్ సుభాని, నరాల శెట్టి సుబ్బారావు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థిగా గణేష్ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా డాక్టర్ ఈవురి గణేష్ నామినేషన్ దాఖలు చేశారు.ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ హేలా షారోన్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు,మున్సిపల్ చైర్మన్ కట్టమంగ వైఎస్ఆర్సిపి పార్టీ పరిశీలకుడు గాదె మధుసూదన్ రెడ్డి,వైఎస్ఆర్సిపి యువజన నాయకులు మోపిదేవి రాజీవ్,నిజాంపట్నం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ మోపిదేవి హరినాథ్‌బాబు,రేపల్లె వైఎస్ఆర్సిపి కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి మున్సిపల్ వైస్ చైర్మన్లు ప్రశాంత్ కుమార్,విశ్వనాథ గుప్తా,మున్సిపల్ కౌన్సిలర్లు,నగరం,నిజాంపట్నం,చెరుకుపల్లి,మండలాల ఎంపీపీలు,వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

– సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో పిరమిడ్ పార్టీ తరఫున గుడ్డిగాయాలంకకు చెందిన బెల్లంకొండ సుబ్బారావు,ఇండిపెండెంట్‌గా కొక్కిలిగడ్డ రాంబాబు వైఎస్ఆర్సిపి డమ్మీ అభ్యర్థిగా సృజన ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు సీఐ నజీర్ బేగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.శనివారం బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి డొక్కా శ్రీనివాస్ బాబు నామినేషన్ దాఖలు చేశారు.సోమవారం నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయి.దీంతో ఇప్పటివరకు రేపల్లె నియోజకవర్గంలో ఐదు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

జనసేనలో చేరిన రవి కిరణ్

విశాలాంధ్ర - చెరుకుపల్లి : చెరుకుపల్లి పట్టణ వైసీపీ అధ్యక్షుడు యెల్లెల రవి కిరణ్ సోమవారం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.గత కొంతకాలంగా పార్టీలో తన పట్ల జరుగుతున్న మానసిక దాడులకు మనస్థాపానికి గురైన ఆయన తన అనుచరులతో కలిసి జనసేన పిఏసి చైర్మన్ నాదెళ్ల మనోహర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.మనోహర్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఆయన వెంట యెల్లెల భాస్కరరావు.దేగల సుబ్బారావు.జజ్జర శివన్నారాయణ.జజ్జర శ్రీనివాసరావు,నాగేశ్వరరావు,బోడపాటి రమేష్, కోదాడ నాంచారయ్య,మల్లెల వెంకటరావు,మల్లెల రాధాకృష్ణ,చింత రమేష్, వాయుధర్ తదితరులున్నారు. జనసేన పార్టీ నాయకులు మత్తి భాస్కం రావు,దూళ్ల సురేష్,మొహమాటం పృథ్వీ,లక్కింశెట్టి గోపికృష్ణ ఉన్నారు.

గణేష్ నామినేషన్‌కు తరలిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర - నిజాంపట్నం : రేపల్లె నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ ఈవూరు గణేష్ సోమవారం నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా నిజాంపట్నం నుంచి వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్‌బాబు ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా వైసీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమాను లు, యువకులు వాహనాలు,బైకులు ఏర్పాటు చేసుకుని నామినేషన్ కార్యక్రమానికి రేపల్లెకు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.తొలుత నిజాంపట్నం నుంచి ర్యాలీని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు టెంకాయ కొట్టి వైసీపీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. వైసీపీ నేతలు ప్రసాదం వాసుదేవ,మరక శ్రీనివాసరావు,ఎంపీటీసీ నాజర్ ఖాన్,కన్నా శ్రీను,వైస్ ఎంపీపీ చంటి, మోపిదేవి శివనాగరాజు,నాయుడు వెంకటేశ్వరరావు,శ్రీకాంత్,దిండి సర్పంచ్ రాంబాబు, వైసీపీ నాయకులు,యువకులు పాల్గొన్నారు.

‘ఏలూరి’ నామినేషన్‌కు జనసంద్రంగా మారిన పర్చూరు

విశాలాంధ్ర-పర్చూరు: టీడీపీ అభ్యర్థిగా ఏలూరి సాంబశివరావు నామినేషన్ దాఖలు చేశారని ఆర్ఓ గంధం రవీందర్ సోమవారం తెలిపారు. నాలుగవ రోజు నామినేషన్లు ఒక్కటి మాత్రమే అందాయని తెలిపారు.

జనసంద్రంగా మారిన పర్చూరు

పర్చూరు టీడీపీ అభ్యర్థిగా ఏలూరి సాంబశివరావు సోమవారం నామినేషన్ పత్రాలను ఆర్ఓకు అందించారు. తొలుత సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏలూరి వాహనశ్రేణిలో డప్పువాయిద్యాలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేరింతలుతో ర్యాలీ బొమ్మల సెంటర్ వరకు సాగింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ఏలూరికి గజమాలను వేశారు. పర్చూరు రోడ్లన్ని జనసంద్రంగా మారాయి. కూటమి అభ్యర్థిగా ఏలూరి మాట్లాడుతూ అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలని, ప్రజల ప్రేమ, అభిమానాలు వెలకట్టలేవని, ప్రజల ఆదరణతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తంచేశారు. రైతుల సమస్యలు తీర్చలేని ప్రభుత్వం దగా చేసిందని, గ్రామాలలో త్రాగనీటి సమస్యలు అధిక మయ్యాయని, యువతకు ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్ళుచున్నారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలోనే సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఫించను రూ.4 వేలకు పెంపు, ఉచితంగా గ్యాస్ సిలిండర్‌లు, నిరుద్యోగ బృతి, సూపర్ సిక్స్ పథకాలు అమలుతో ప్రజలకు ఆర్థిక స్వావలంబన జరుగుతుందని ఏలూరి తెలిపారు. ప్రజా ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు జరుగుతుందని, తనను గెలిపించాలని ఏలూరి కోరారు. ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన ఏలూరికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళల డప్పు వాయిద్యాల విన్యాసాలను ఆహుతులు ఆసక్తిగా తిలకించారు. చీరాలకు చెందిన మనోహర్ టీడీపీ అబిమానిగా వేషధారణ ఆకట్టుకుంది. పర్చూరు నియోజకవర్గంలోని కూట



మి శ్రేణులు అధికంగా తరలి వచ్చారు. ఏలూరి నామినేషన్ మహోత్సవం అట్టహాసంగా జరిగింది.

‘పది’ ఫలితాల్లో సత్తా చాటిన సర్కారు బడులు

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాలలో చీరాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.ఈ సందర్భంగా అధిక శాతం ఉత్తీర్ణత సాధించి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సర్కారు బడులు నిలిచాయి.చీరాల మండలంలో మొత్తం 15 ప్రభుత్వ పాఠశాలల నుంచి ఈ ఏడాది విద్యార్థుల పరీక్షలు రాసి ప్రతిభ కనబరిచారు.చీరాల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి నాగ వెంకటప్రసాద్ 588 మార్కులు సాధించి మొదట స్థానంలో ఉండగా,చీరాల కేజియం బాలిక ఉన్నత పాఠశాలకు చెందిన షేక్ మోతి 583 మార్కులతో రెండో స్థానంలో నిలిచారు.మొత్తం 4 పాఠశాలలు 90కుపైగా పాస్ పార్సింటెజ్ సాధించాయి.గతంతో పోలిస్తే ఈ ఏడాది విద్యార్థులు చక్కని ప్రతిభ ఘనపరిచారని ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు.పరీక్షల్లో విజయకేతనం ఎగరవేసిన ప్రతి విద్యార్థికి ఎంఈఓ శుభాకాంక్షలు తెలిపారు.